వనం..మనం.. మనఊరి కోసం
RNI/APTEL/26/A3829
ప్రభ
# మనం
TELUGU DAILY
తెలుగు డైలీ
Gmail: prabhamanam@gmail.com

విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి
వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభ మనం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
ఆర్సి ఇంచార్జీలు, సిసి ఇంఛార్జీలు మరియు మండల
విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 55 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | మంగళవారం 14-07-2026

## ఇక హర్మ్యూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం

కానీ మాకు డబ్బులివ్వాలి: ట్రంప్



- హర్మ్యూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నామన్న ట్రంప్
- ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ డ్రోన్లు పంపుతోందని ఆరోపణ
- ఇరాన్‌పై రాత్రి సైనిక దాడులు చేశామని వెల్లడి
- జలసంధి భద్రతకు ఇతర దేశాలు డబ్బు చెల్లించాలని డిమాండ్

అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర పరిణామాలకు దారితీసే విధంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కీలకమైన హర్మ్యూజ్ జలసంధిని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందని, ఇకపై దాని - మిగతా 2 లో

## ఏఐ వాడకంలో భారత్ నెం.1 ప్రపంచంలోనే మన ఉద్యోగులు టాప్!




- ఏఐ వాడకంలో భారత ఉద్యోగులు ప్రపంచంలోనే అగ్రస్థానం
- 80 శాతం మంది వారానికి చాలాసార్లు ఏఐ వినియోగిస్తున్నట్టు వెల్లడి
- పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఏఐ వాడుతున్నట్టు నివేదికలో వెల్లడి
- ఏఐ వినియోగం పెరిగినా, ఉత్పాదకతపై ఉద్యోగుల్లో సందేహాలు
- భారత ఉద్యోగులు టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటున్నారని ఏడీపీ ప్రశంస

కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలో భారత ఉద్యోగులు ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచారని ఏడీపీ అనే సంస్థ తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలోని 80 శాతం మంది ఉద్యోగులు వారంలో చాలాసార్లు ఏఐని వాడుతుండగా, 41 శాతం మంది ప్రతిరోజూ వినియోగిస్తున్నారని సోమవారం విడుదలైన ఈ రిపోర్ట్ పేర్కొంది. రాబోయే ఏడాదిలో ఏఐ తమ ఉద్యోగ బాధ్యతలపై సానుకూల - మిగతా 2 లో

# పోలవరం ప్రాజెక్టు సైట్ నుంచి
# 36 ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు
- మూడేళ్లలో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేయాలని నిర్ణయం
- ప్రాజెక్టుల కోసం రూ.35,313 కోట్లు కేటాయించనున్న ప్రభుత్వం
- జలధార పనులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు విడుదల చేయాలని ఆదేశం
- 1023 సాగునీటి పథకాల పునరుద్ధరణకు ఏపీఎస్ఐడీసీకి బాధ్యతలు

2లో




సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, సోమవారం ఏలూరు జిల్లాలోని పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్‌లోని గ్యాప్ 1, గ్యాప్ 2తో పాటు పవర్

## పవన్ శారీరక నొప్పి కంటే తీవ్రమైన ఎన్నో భారాలను మోశారు



- పవన్ కల్యాణ్ కుడి భుజానికి శస్త్రచికిత్స
- కోలుకుంటున్న ఏపీ డిప్యూటీ సీఎం
- ఈ సందర్భంగా సతీమణి అన్నా కొణిదెల భావోద్వేగ సందేశం
- భరించలేని స్థాయికి చేరుకుంటేనే పవన్ బాధను బయటపెడతారని వ్యాఖ్య
- ఆయన్ను జాగ్రత్తగా చూసుకోవడమే తన పని అని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కల్యాణ్‌కు ఇటీవల కుడి భుజానికి - మిగతా 2 లో

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు



- ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?: మంత్రి కొల్లు రవీంద్ర
- పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శ
- విశాఖ పడవ ప్రమాద బాధితులకు 72 గంటల్లోనే రూ.10 లక్షల సాయం అందించిన ప్రభుత్వం
- వైసీపీ హయాంలో 63 మత్స్యకార కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపణ
- వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచి అందించిన కూటమి సర్కార్
- జువ్వలదిన్నెలో చిచ్చుపెట్టాలని చూస్తే ఊరుకోబోమని జగన్‌కు హెచ్చరిక

ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరుతో దొంగ నాటకాలు ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఎక్సైజ్ - మిగతా 2 లో

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్

రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసు!



- ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ యత్నించిందని ఒమర్ ఆరోపణ
- ఏడు రోజుల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసులో బీజేపీ డిమాండ్
- లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరిక
- ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన కాషాయదళం

జమ్మూకశ్మీర్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ - మిగతా 2 లో

# గోవధ కేసు.. సీఎం విజయ్

- ఏ రోజూ రాష్ట్రంలో ఆవులను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశం
- ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పదేళ్లు దాటిన లేదా సంతానోత్పత్తికి పనికిరాని జంతువుల వధకు అనుమతి ఉందని వాదన
- హైకోర్టు ఉత్తర్వులకు సవరణ అవసరమన్న సుప్రీంకోర్టు




2లో

ఆవులు, దూడల వధపై మద్రాస్ హైకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలకు సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ఏ రోజూ రాష్ట్రంలో ఆవులు, దూడలను వధించకుండా

## మన్మోహన్ సింగ్ ఎందుకు 'ఆత్మహత్య' ప్రస్తావన తెచ్చారు?

మాజీ సీఈసీ పుస్తకంలో ఆసక్తికర ఘటన!



- 'ఇండియా అండ్ ఐ: ఏ హండ్రెడ్ మెమొరీస్, నాట్ మెమైర్' పేరిట ఎస్‌వై ఖురేషీ పుస్తకం
- 2012 యూపీ ఎన్నికల నాటి ఆసక్తికర ఘటనను రాసుకున్న మాజీ సీఈసీ
- మంత్రుల వ్యాఖ్యలు ఎన్నికల సంఘం విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయని అప్పట్లో ఖురేషీ ఆందోళన
- అదే నిజమైతే ఆత్మహత్య చేసుకుంటానని మన్మోహన్ ఆవేదన

మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఎస్‌వై ఖురేషీ తన కొత్త పుస్తకం - మిగతా 2 లో

## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ



- తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రారంభం
- కిషన్ రెడ్డి, రాంచందర్ రావు సహా పలువురు నేతలతో 2 రోజుల యాత్రకు శ్రీకారం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపణ
- మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని వెల్లడి

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల-2 బొగ్గు - మిగతా 2 లో

## మేడిగడ్డపై చర్చకు సిద్ధమా?

మంత్రి ఉత్తమ్‌కు జగదీశ్ రెడ్డి సవాల్



- తెలంగాణలోని కాంగ్రెస్ ఒక 'హైబ్రిడ్ కాంగ్రెస్' అని జగదీశ్ రెడ్డి విమర్శ
- కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దిగజారిందని ఆరోపణ
- మేడిగడ్డపై సూచనలిచ్చిన ఇంజనీర్లను సీఎం బెదిరించారని ఫైర్
- రాష్ట్రంలో నేరాలు 50 శాతం పెరిగాయన్న జగదీశ్ రెడ్డి

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. - మిగతా 2 లో

# జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్
# మక్వానాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు
- ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు.
- వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు



2లో

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (వశ్రీఖఅస్త్రుఆఖ జవీ =వఝుత్ష్ణ =వఃఎఎ) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా

## పవన్ శారీరక నొప్పి కంటే తీవ్రమైన ఎన్నో భారాలను మోశారు

మొదటిపేజీ తరువాయి – విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో ఆయన అర్ధాంగి అన్నా కొణిదెల భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "పవన్ తన జీవితంలో శారీరక నొప్పి కంటే తీవ్రమైన ఎన్నో భారాలను మోశారు. ఎంతటి కష్టమైనా ఫిర్యాదు చేయని ఆయన, నొప్పి భరించలేని స్థాయికి చేరుకున్నప్పుడు మాత్రమే తన బాధను బయటపెడతారు" అని ఆమె భావోద్వేగంగా తెలిపారు. ముంబైలోని ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు పరామర్శించిన ఫొటోను అన్నా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రస్తుతం తన దృష్టంతా పవన్ ఆరోగ్యంపైనే ఉందని తెలిపారు. "ఇప్పుడు నా పని ఒక్కటే.. ఆయన్ను జాగ్రత్తగా చూసుకోవడం. ఆయన సురక్షితంగా ఉన్నారనే నమ్మకం కల్పించడం. ఒక్కో రోజు ముందుకు సాగుతూ ఆయన పూర్తిగా కోలుకుంటారు" అని ఆమె భావోద్వేగంగా రాశారు. జులై 11న పవన్ కల్యాణ్‌కు ముంబైలోని ఆసుపత్రిలో కుడి భుజానికి ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్స నిర్వహించారు. రోటేటర్ కఫ్‌లోని సుప్రాస్పినేటస్, ఇన్‌ఫ్రాస్పినేటస్ టెండన్లకు తీవ్ర గాయం కావడంతో పాటు భుజం ఎముకలో ఫ్రాక్చర్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ దిన్‌షా పార్దీవాలా నేతృత్వంలో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైందని ఆసుపత్రి ప్రకటించింది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఆరోగ్యంగా కోలుకుంటున్నారని, కొంత విశ్రాంతి అనంతరం ప్రత్యేక రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వైద్యులు తెలిపారు. సుమారు నాలుగు నెలల్లో భుజం పూర్తిస్థాయిలో కోలుకునే అవకాశం ఉందని ఆరోగ్య బులెటిన్‌లో పేర్కొన్నారు.

## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

మొదటిపేజీ తరువాయి – బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

## మేడిగడ్డపై చర్చకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి – రాష్ట్రానికి బీజేపీ ఏ విధంగా అన్యాయం చేస్తోందో, కాంగ్రెస్ సైతం అదే బాటలో పయనిస్తోందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఆయన 'హైబ్రిడ్ కాంగ్రెస్'గా అభివర్ణించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని జగదీష్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి, రాష్ట్రాన్ని ధాన్య ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. కానీ, నేడు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై సూచనలు చేసిన రిటైర్డ్ ఇంజనీర్లను జైల్లో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెదిరించడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. నీటి నిల్వలపై అవగాహన లేకుండా వ్యవహరిస్తే భద్రాచలం వంటి ప్రాంతాలకు వరద ముప్పు తప్పదని హెచ్చరించారు. ఈ అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నారా? అని జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో నేరాలు 50 శాతం పెరిగాయని, ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం అధికార పార్టీకి లేదని విమర్శించారు. ఇంజనీర్లపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల పట్ల డీజీపీ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ం

## ఇక హర్మూజ్ జలసంధిని మేమే నడిపిస్తాం



మొదటిపేజీ తరువాయి – భద్రతను శాశ్వతంగా పర్యవేక్షిస్తుందని సోమవారం స్పష్టం చేశారు. ఇరాన్ ఒక సైనిక ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఈ వ్యూహాత్మక జలమార్గంలోకి డ్రోన్లను పంపడమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, "మేం హర్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటున్నాం. ఇక వాళ్ల దగ్గర ఏమీ లేదు" అని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు చెందిన సైనిక ఆస్తులే లక్ష్యంగా నిన్న రాత్రి అమెరికా దాడులు చేసిందని, డ్రోన్ల కార్యకలాపాలు కొనసాగితే ఇలాంటి దాడులు మరిన్ని ఉంటాయని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "నిన్న రాత్రి వారిపై తీవ్రంగా దాడులు చేశాం. వాళ్లు డ్రోన్ పంపిన ప్రతిసారీ మేం గట్టిగా బదులిస్తాం. వారి యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్‌తో సహా చాలా పరికరాలు ధ్వంసమయ్యాయి" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో సుదీర్ఘ చర్చల అనంతరం ఒక ఒప్పందం కుదిరిందని, అయితే చివరి నిమిషంలో ఇరాన్ ప్రతినిధులు మార్పులు కోరడంతో అది విఫలమైందని ట్రంప్ వెల్లడించారు. "మా మధ్య ఒక డీల్ కుదిరింది. 11 గంటల సమావేశం తర్వాత వాళ్లు అన్నింటికీ ఒప్పుకున్నారు. కానీ తర్వాత ఫోన్ చేసి మార్పులు కోరారు. అందుకే మేం ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టాం" అని వివరించారు. ఇకపై హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికానే తీసుకుంటుందని, అవసరమైతే తామే దాన్ని నడిపిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. "ఈ జలసంధికి మేం సంరక్షకులుగా మారతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ భద్రతను ఉచితంగా అందించబోమని, ఈ మార్గం ద్వారా లబ్ధి పొందుతున్న సంపన్న దేశాలు అమెరికాకు అందుకు అయ్యే ఖర్చును చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. "మా సైనికులను ప్రమాదంలోకి నెట్టి భద్రత కల్పిస్తున్నందుకు మాకు డబ్బు చెల్లించాలి" అని ట్రంప్ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హర్మూజ్ జలసంధి, ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైనది. గల్ఫ్ దేశాల నుంచి భారత్ సహా ఇతర ఆసియా దేశాలకు చమురు, గ్యాస్ ఎగుమతులు ఈ మార్గం గుండానే జరుగుతాయి.

## పోలవరం ప్రాజెక్టు సైట్ నుంచి 36 ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష










మొదటిపేజీ తరువాయి – హౌస్ నిర్మాణ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, ప్రాజెక్టు ప్రదేశం నుంచే రాష్ట్రంలోని 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ వర్చువల్ సమీక్షలో వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్థిక శాఖ అధికారులు పాల్గొన్నారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం రూ.35,313 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతి సహా ఇతర ప్రాజెక్టుల వివరాలను కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా, ఏపీఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ) ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1023 సాగునీటి పథకాల పునరుద్ధరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. రూ.3,883 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ పనుల ద్వారా సుమారు 8.42 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా నీరందుతుందని అధికారులు అంచనా వేశారు. దీంతో పాటు, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ఆధునీకరణ కింద మన్యం, విజయనగరం జిల్లాల్లో ప్రత్యేక పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. భూగర్భ జలాలను పెంచేందుకు ఉద్దేశించిన 'జలధార' కార్యక్రమంపై కూడా సీఎం సమీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా 100 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 11,133 చెరువులు, ఫీడర్ ఛానళ్లను అభివృద్ధి చేసినట్లు అధికారులు వివరించారు. ఈ పనులను వీబీజీ రామ్ జి సంస్థ ద్వారా చేపట్టాలని, జలధార పనుల కోసం ప్రతి జిల్లాకు తక్షణమే రూ.2 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించారు. కాగా, ఈ ఏడాది దేశంలోనే అత్యధికంగా రూ.2500 కోట్లను ఉపాధి హామీ పథకం కింద ఖర్చు చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తెచ్చారు.

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి – శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారుల కడుపు కొట్టి, వారి నోటికాడి కూడు లాక్కున్న జగన్ రెడ్డి.. ఇప్పుడు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం సముద్ర తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించిందని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన మత్స్యకారుడు చిన్నా అందించిన సమాచారంతో 72 గంటల పాటు గాలించినా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదన్నారు. కోస్ట్ గార్డ్, త్రీ-మెన్ కమిటీ నివేదికల ఆధారంగా వారు మరణించినట్లు నిర్ధారించి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటనను కూడా జగన్ రాజకీయం చేస్తున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. "ప్రభుత్వం బాధితులకు కొండంత ధైర్యాన్నిస్తే.. మీరు శవ రాజకీయాలు చేయడానికి వెళ్తున్నారా?" అని ప్రశ్నించారు. గతంలో వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు కాలి బూడిదైతే కనీసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి ఆదుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు అండగా నిలుస్తోందని రవీంద్ర వివరించారు. వేట నిషేధ భృతిని ఏకంగా రూ. 20,000కి పెంచి, రూ. 258 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారుల చెరువుల హక్కులను కాలరాసేందుకు జగన్ తెచ్చిన దుర్మార్గపు జీవో నెం. 217ను రద్దు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గతంలో హుద్‌హుద్ తుపాను సమయంలో చంద్రబాబు దెబ్బతిన్న బోట్లకు రూ. 6 లక్షల చొప్పున సాయం అందించారని, వేలమంది ఆక్వా రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. మత్స్యకారుల రక్షణ కోసం 4,560 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను ఉచితంగా అందించామని, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు. జువ్వలదిన్నె వంటి చోట్ల కులాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో మత్స్యకారులకు ఏం చేశారో దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం,

## ఏఐ వాడకంలో భారత్ నెం.1 ప్రపంచంలోనే మన ఉద్యోగులు టాప్!

మొదటిపేజీ తరువాయి – ప్రభావం చూపుతుందని 31 శాతం మంది ఉద్యోగులు బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రపంచంలోనే అత్యంత ఆశావాద దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచింది. అయితే, ఆసక్తికరంగా ఏఐని తరచుగా వాడే ఉద్యోగులే తమ ఉత్పాదకతపై సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు నివేదిక తెలిపింది. ఏఐ వాడని వారితో పోలిస్తే, ఏఐ వాడేవారిలో ఒత్తిడి తక్కువగా ఉన్నప్పటికీ ఈ ధోరణి కనిపించడం గమనార్హం. ఈ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో యువత ముందుంది. 18--39 ఏళ్ల వయసు వారిలో 43 శాతం మంది దాదాపు ప్రతిరోజూ ఏఐని ఉపయోగిస్తున్నారు. అలాగే, పురుషుల (40 శాతం) కంటే మహిళలే (44 శాతం) ఎక్కువగా ఏఐని వాడుతున్నట్టు తేలింది. పెద్ద సంస్థల్లో ఈ వినియోగం మరింత ఎక్కువగా, సుమారు 54 శాతంగా ఉంది. "పనిని సులభతరం చేసే టెక్నాలజీలను స్వీకరించడానికి భారత ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. ప్రపంచంలోని ఇతర ఉద్యోగుల కన్నా వేగంగా ఏఐని అందిపుచ్చుకుంటున్నారు" అని ఏడీపీ ఇండియా, సౌత్‌ఈస్ట్ ఏషియా మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ గోయల్ అన్నారు. కేవలం ఏఐ వాడకాన్ని పెంచడంపైనే కాకుండా, దానిని సమర్థంగా అమలు చేయడం, ఉద్యోగులకు తగిన సాధికారత కల్పించడంపై సంస్థలు దృష్టి పెట్టాలని నివేదిక సూచించింది.

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్

మొదటిపేజీ తరువాయి – ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బీజేపీ, ఒమర్ అబ్దుల్లాకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసును జారీ చేసింది. ఏడు రోజుల్లోగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.

### అసలేం జరిగింది?

ఈ నెల 11న తన నాయనమ్మ, 'మదర్-ఎ-మెహర్బాన్'గా పేరుగాంచిన బేగం అక్బర్ జహాన్ 26వ వర్ధంతి సందర్భంగా జరిగిన పార్టీ సమావేశంలో ఒమర్ అబ్దుల్లా బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా జమ్మూ డివిజన్‌కు చెందిన తమ పార్టీ ఎమ్మెల్యేను ఒక సీనియర్ బీజేపీ నేత సంప్రదించారని, పార్టీ మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్లు, మంత్రి పదవి, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామని ఆఫర్ చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఒక సీనియర్ బీజేపీ నేత ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని కూడా ఆయన పేర్కొన్నారు.

### నోటీసులో బీజేపీ డిమాండ్లు

ఒమర్ వ్యాఖ్యలతో తమ పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగిందని బీజేపీ పేర్కొంది. జమ్మూకశ్మీర్ బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు సత్ పాల్ శర్మ ఆదేశాల మేరకు అడ్వకేట్ పరిమోక్ష్ సేథ్ ద్వారా ఈ లీగల్ నోటీసును పంపింది. ఒమర్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని, దురుద్దేశపూర్వకమైనవని నోటీసులో స్పష్టం చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయంగా దెబ్బతీసేందుకే ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా ఏడు రోజుల్లోగా ఈ ఆరోపణలను లిఖితపూర్వకంగా ఉపసంహరించుకోవాలని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని కూడా సూచించింది.

### చర్యలకు సిద్ధమన్న బీజేపీ

గడువులోగా ఒమర్ స్పందించకపోతే రూ.100 కోట్ల నష్టపరిహారం కోరుతూ సివిల్ పరువు నష్టం దావా వేస్తామని బీజేపీ హెచ్చరించింది. దీంతోపాటు చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభిస్తామని నోటీసులో స్పష్టం చేసింది. ఈ ఆరోపణలను బీజేపీ మొదటి నుంచి ఖండిస్తోంది. రాజకీయంగా ప్రేరేపితమైన ఈ వ్యాఖ్యల వెనుక తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర ఉందని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ నోటీసుతో జమ్మూకశ్మీర్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఒమర్ అబ్దుల్లా దీనిపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## గోవధ కేసు.. సీఎం విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట!

మొదటిపేజీ తరువాయి – చర్యలు తీసుకోవాలని హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే విధిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 1958 తమిళనాడు జంతు సంరక్షణ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు సంపూర్ణ నిషేధం విధించిందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ చట్టం ప్రకారం 10 ఏళ్లు దాటిన లేదా వ్యవసాయం, సంతానోత్పత్తికి పనికిరాని పశువులకు సంబంధిత అధికారుల ధ్రువీకరణతో వధకు అనుమతి ఉందని ప్రభుత్వం వాదించింది. అలాంటి చట్టపరమైన వెసులుబాట్లు ఉన్నప్పటికీ అన్ని సందర్భాల్లోనూ వధను పూర్తిగా నిషేధించడం చట్ట పరిధిని మించిపోయిన చర్య అని పేర్కొంది. వాదనలు విన్న సుప్రీంకోర్టు, మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులకు "సవరణ అవసరం ఉంది" అని వ్యాఖ్యానించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలును తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతివాదుల నుంచి సమాధానం కోరుతూ విచారణను వాయిదా వేసింది. బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా ఆవులను వధిస్తున్నారని ఆరోపిస్తూ ఇందు మక్కల్ కట్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, అధికారికంగా గుర్తింపు పొందిన కబేళాల్లో మాత్రమే జంతువుల వధ జరగాలని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లోని ఆర్టికల్-48ను ప్రస్తావిస్తూ ఆవులు, దూడల వధను నిరోధించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు చట్టాన్ని మించిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడంతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.

## మన్మోహన్ సింగ్ ఎందుకు 'ఆత్మహత్య' ప్రస్తావన తెచ్చారు?


మొదటిపేజీ తరువాయి – **Hundred Memories, Not a Memoir**లో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సంబంధించి ఓ ఆసక్తికర సంఘటనను వెల్లడించారు. 2012 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘంపై కొందరు కేంద్ర మంత్రులు చేసిన వ్యాఖ్యలపై తాను తీవ్ర ఆందోళన వ్యక్తం చేశానని, ఆ విషయం తెలుసుకున్న మన్మోహన్ సింగ్ తనను అత్యవసరంగా కలవాలని కోరినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్‌ను 4.5 శాతం నుంచి 9 శాతానికి పెంచుతామని అప్పటి కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్ యూపీ ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లో ఉన్న సమయంలో కొత్త హామీలు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. నాలుగు రోజుల పాటు ఇరు పార్టీల వాదనలు విన్న ఎన్నికల సంఘం ఖుర్షీద్‌ను తప్పుబడుతూ కఠిన చర్యలు తీసుకుంది. అనంతరం కొందరు కాంగ్రెస్ నేతలు ఎన్నికల సంఘం [illegible] వ్యవహరిస్తోందంటూ వ్యాఖ్యలు చేశారని ఖురేషీ తెలిపారు. ఎన్నికల సంఘంపై మంత్రుల వ్యాఖ్యలు సంస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయని ఖురేషీ అప్పటి ప్రధానమంత్రి మీడియా సలహాదారు హరీష్ ఖరేకు వివరించారు. మరుసటి రోజే ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ రావడంతో సాయంత్రం మన్మోహన్ సింగ్‌ను ఆయన కలిశారు. ఆ సందర్భంగా మన్మోహన్ సింగ్ తీవ్ర ఆవేదనతో "హరీశ్ చెప్పింది నిజమైతే... మీరు అలా అనుకుంటే నేను ఆత్మహత్య చేసుకుంటా" అని చెప్పారని ఖురేషీ తన పుస్తకంలో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు తన గురించి కాదని,



కొందరు మంత్రుల ప్రవర్తన గురించేనని వివరించగా "నాకు ఈ విషయం అసలు తెలియదు. తెలిసి ఉంటే వారిని తీవ్రంగా మందలించేవాణ్ని. ఇకపై ఏ సమస్య ఉన్నా నేరుగా నాకు ఫోన్ చేయండి" అని మన్మోహన్ సింగ్ చెప్పినట్లు వెల్లడించారు. "ఎన్నికల సంఘం భారతదేశ గర్వకారణమే కాదు.. మన ప్రజాస్వామ్యానికి ఆత్మ. అది బలహీనపడితే మనం అన్నీ కోల్పోతాం" అని ఆ సమావేశంలో మన్మోహన్ సింగ్ చెప్పినట్లు ఖురేషీ వెల్లడించారు. ఆ భేటీ తర్వాత ఎన్నికల సంఘంపై రాజకీయ నాయకుల విమర్శలు పూర్తిగా ఆగిపోయాయని వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పటికీ ఎంతో వినయంగా వ్యవహరించిన నాయకుల్లో మన్మోహన్ ఒకరని, అధికారాన్ని ఎంతో సున్నితంగా భావించిన వ్యక్తిగా ఆయన్ను ఖురేషీ తన పుస్తకంలో కొనియాడారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించం చట్టపరమైన చర్యలు తప్పవు!

## ఆటో డ్రైవర్లకు పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ కఠిన హెచ్చరిక.. తుగ్గలిలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహణ





**తుగ్గలి, జూలై 13 (ప్రభ మనం న్యూస్):** రోడ్డు భద్రతా నియమాలను బేఖాతరు చేస్తూ, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి పట్ల పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు సోమవారం స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన ప్రత్యేక అవగాహన సదస్సు, కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లనుద్దేశించి ఆయన సుదీర్ఘంగా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వాహనాలను నడపాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై సీఐ పులి శేఖర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవర్ల నిర్లక్ష్యం, మితిమీరిన వేగం కారణాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన చెందారు. ప్రతి ఆటో డ్రైవర్ తమ వాహనానికి సంబంధించిన అన్ని రకాల చట్టబద్ధమైన పత్రాలను ఖచ్చితంగా కలిగి ఉండాలని ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలు లేకుండా రహదారులపైకి వాహనాలను తీసుకువస్తే సీజ్ చేయడమే కాకుండా భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

**ముఖ్యమైన ఆంక్షలు ఉ నిబంధనలు:** పరిమితికి మించిన ప్రయాణికులు వద్దు: ఆటోల్లో నిర్ణీత సామర్థ్యానికి మించి, లాభార్జనే ధ్యేయంగా ప్రయాణికులను కుక్కి కుక్కి ఎక్కించవద్దని, ఇది తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలను, మహిళలను పరిమితికి మించి ఎక్కించుకుంటే కఠిన చర్యలు ఉంటాయి.

**మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష:** మద్యం సేవించి స్టీరింగ్ పడితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతామని, జైలు శిక్షతో పాటు లైసెన్స్ రద్దుకు రికమండ్ చేస్తామని తేల్చి చెప్పారు.

**అధిక వేగం, ఓవర్‌టేకింగ్‌లపై కన్ను:** గ్రామీణ మరియు జాతీయ రహదారులపై మితిమీరిన వేగంతో దూసుకుపోవడం, ప్రమాదకరమైన రీతిలో ఓవర్‌టేక్ చేయడం వంటి పనులు చేయరాదు. నిబంధనల ప్రకారం వేగ పరిమితిని పాటించాలి.

**వాహన పత్రాలు తప్పనిసరి:** ప్రతి ఒక్క డ్రైవర్ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రజల ప్రాణాల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రథమ కర్తవ్యమని సీఐ పేర్కొన్నారు. ప్రయాణికులు తమ ఆటోలను నమ్ముకుని ఎక్కుతారని, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత పూర్తిగా డ్రైవర్లదేనని గుర్తుచేశారు. ఆటో నడపడం ద్వారా వచ్చే ఉపాధితో కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు, అనవసరమైన ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి ప్రమాదాల బారిన పడితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని హితవు పలికారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకూడదని సూచించారు. "రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి వాహన చోదకుని సామాజిక బాధ్యత. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ క్రమశిక్షణను అలవర్చుకోవడం ద్వారా వందకు వంద శాతం ప్రమాదాలను నివారించవచ్చు. ప్రజల క్షేమమే మా ప్రాధాన్యత. నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బందితో పాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో సంఘాల ప్రతినిధులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సీఐ చేసిన సూచనలను ఖచ్చితంగా పాటిస్తామని, నిబంధనలకు కట్టుబడి ఉంటామని ఆటో డ్రైవర్లు తెలిపారు.

# వివాహ వార్షికోత్సవ శుభసందేశం -- ఆహ్వానం

పెద్దకడుబూరు, జూలై,13,ప్రభ మనం
సేవే వారి శ్వాస...
ప్రజల ప్రేమే వారి బలం...
సుఖశాంతులు,
ఆయురారోగ్యాలతో
దాంపత్య జీవితం చిరకాలం వర్ధిల్లాలని
హృదయపూర్వకంగా కోరుకుంటూ...
టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి నరవ శశిరేఖ గారు,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ నరవ రమాకాంత్ రెడ్డి గారి
వివాహ వార్షికోత్సవం సందర్భంగా
2026 జూలై 15, బుధవారం
స్నేహితులు, శ్రేయోభిలాషులు,అభిమానులు విచ్చేసి
నరవ దంపతులను
ఆశీర్వదించి, కార్యక్రమాన్ని విజయవంతం
చేయవలసిందిగా
సాదరంగా ఆహ్వానిస్తున్నాము.
ఆహ్వానించువారు.
( ప్రభ మనం ) తెలుగు దిన పత్రిక సంస్థ
యజమాని
**వడ్డే,లింగమూర్తి**
**సిఇఓ.**




**పెద్దకడుబూరు, మండలం,**
**కర్నూలు, జిల్లా.**

# నేడే ఎస్ ఐ ఆర్ సర్వే కార్యక్రమం ముగింపు

- ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ఏ ఒక్క ఓటర్ కూడా మిస్ కావద్దు
- అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- మండల తహసిల్దార్ వలి భాష
- ఎంపీడీవో ప్రభావతి దేవి
- ఆర్ ఐ జెర్మియా









**పెద్దకడబూరు జూలై 13: ప్రభ మనం:** పెద్దకడబూరులోని ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా చనిపోయిన ఓటర్లు,డబుల్ ఓట్లు కలిగిన వారు,అలాగే గ్రామాన్ని విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి జాబితాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మండల తహసిల్దార్ వాలీబాష,ఎంపీడీవో ప్రభావతి,ఆర్ఐ జర్మీయా గ్రామ ప్రజలకు తెలియజేస్తూ జాబితాలో ఉన్న వివరాలపై ఎవరికైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా,తప్పులులేకుండా ఉండేలా అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని తెలిపారు.అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాలోని వివరాలను పరిశీలించి పలు సూచనలు,సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప,తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జి అంజి,బొగ్గుల నరసన్న, మల్దకల్, వీఆర్వో నరసన్న,వీఆర్వో శ్రీనివాసులు, బాషా,రమేష్,బీఎల్ఓలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## పశు పరిశోధన స్థానంలో ప్రబలిన లంపి స్కిన్ వైరస్?

**మహానంది, జులై 13 ప్రభ మనం:** శ్రీ వెంకటేశ్వర పశు పరిశోధన స్థానం మహానందిలో లంపి వైరస్ తో మృతి చెందుతున్న ఆవులు. మహానంది మండలంలోని ఎం సి ఫారం గ్రామం లో ఉన్నటువంటి ఒంగోలు జాతి పశుపరిశోధన స్థానం నందు నిత్యం నెలరోజుల క్రితం నుండి వరుసగా లంపి వైరస్తో లేక దూడలు మృతి చెందుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ వ్యాధి మరింత వేగవంతంగా అక్కడ ఉన్నటువంటి ఆవులకు మరింత వ్యాప్తి చెందుతున్నట్లు గ్రామంలో గుసగుసలాడుతున్నారు. వాటికి తీస్తున్నటువంటి పాలు తాగాలా వద్దా అనే ఆయోమయంలో ఉన్నట్లుగా తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పొలాల దారుల నిర్మాణాన్ని విస్మరిస్తే విబి-జి రామ్ జి కార్యాలయాల ముట్టడి: తుగ్గలి నవీన్ రెడ్డి





**తుగ్గలి, జూలై 13 ( ప్రభ మనంన్యూస్):** పంట పొలాలకు వెళ్లే కనీస రహదారులు లేక వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తుగ్గలి నవీన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్లు, కోత యంత్రాలు, ఇతర వ్యవసాయ యంత్రాలు పొలాల వరకు చేరుకోలేక సాగు ఖర్చులు పెరుగుతున్నాయని, పంటలను మార్కెట్‌కు తరలించడంలో రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని పేర్కొన్నారు. ఒకవైపు విబి–జి రామ్ జి పథకం కింద కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు అవుతుండగా, మరోవైపు రైతులకు అత్యంత అవసరమైన పొలాల దారుల నిర్మాణం నిర్లక్ష్యానికి గురవడం దురదృష్టకరమన్నారు. రైతుల అవసరాలే ప్రభుత్వ పథకాల మొదటి ప్రాధాన్యంగా ఉండాలని, ప్రతి గ్రామంలో పంట పొలాలకు వెళ్లే రహదారులను గుర్తించి అత్యవసరంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగితాలపై పనులు చూపించడం కాదు... రైతులకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులు సృష్టించడమే ప్రభుత్వ పథకాల అసలు లక్ష్యం కావాలని పేర్కొన్నారు. రైతు పొలానికి దారి వేయలేని పథకానికి కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేయడం వల్ల రైతుకు, గ్రామానికి కలిగే ప్రయోజనం ఏమిటని తుగ్గలి నవీన్ రెడ్డి ప్రశ్నించారు. రైతులకు పొలాల దారుల నిర్మాణంపై వెంటనే కార్యాచరణ ప్రారంభించకపోతే, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాలతో కలిసి విబి–జి రామ్ జి కార్యాలయాలను ప్రజాస్వామ్యబద్ధంగా ముట్టడించి, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. రైతు పొలానికి దారి వేయడం ప్రభుత్వ తొలి బాధ్యత. రైతుల కష్టాలను విస్మరిస్తే ప్రజా ఉద్యమం తప్పదు" అని తుగ్గలి నవీన్ రెడ్డి స్పష్టం చేశారు.

# వన్యప్రాణుల వేటగాళ్లు అరెస్ట్





**మహానంది, జూలై 13, ప్రభ మనం:** వన్యప్రానులను వేటాడిన వేటగాళ్లు అరెస్ట్, ఒకరు పరారీ. నంద్యాల రేంజ్ అటవీ శాఖ మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామ శివారు అరటి పొలాల్లో విద్యుత్ తీగలు అమర్చి అడవి పిల్లి, అడవి పందిని వేటాడి చంపిన ముగ్గురు వేటగాళ్లను ఆధీనంలోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచిన అటవీశాఖ అధికారులు. ఏ1 దొమ్మర వెంకటేష్ బుక్కాపురం, ఏ2 దిమ్ము రమేష్ అబ్బిపురం, చెంచు నాగరాజు కృష్ణ నంది గ్రామాలకు చెందిన వీరిని ఖ1 ఖ2 ను కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు పంపించినట్లు, ఖ3 పరారీలో ఉండగా గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపిన నంద్యాల రేంజర్ మురళీకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడడం చంపటం, మాంసం అమ్మటం, కొనటం, తినటం చట్టరీత్యా నేరమని ఇలా చేసిన వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది డిఆర్ఓ హైమావతి, సెక్షన్ ఆఫీసర్ కుమార్, బీట్ అధికారిని పరమేశ్వరి మరియు ప్రొటెక్షన్ వాచర్స్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయం

### గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి గారు



**ఎమ్మిగనూరు/గోనెగండ్ల,జూలై,13, ప్రభ మనం,న్యూస్:** ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి గారు పేర్కొన్నారు. గౌరవ ఎమ్మెల్యే గారి ముందస్తు ఆలోచనలు, ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి కొరతను తీర్చేందుకు నూతనంగా బోరు బావులను తవ్వించే కార్యక్రమాలను శరవేగంగా చేపడుతున్నారు.లి ఇందులో భాగంగానే, ఎమ్మిగనూరు మండలం రాళ్లదొడ్డి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గౌరవ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు నూతనంగా బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల నాయకులు రాళ్లదొడ్డి మురళికృష్ణ రెడ్డి గారు, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా, గోనెగండ్ల మండలం ఐరన్ బండ గ్రామంలో భవిష్యత్తులో నీటి కొరత రాకూడదనే ముందస్తు ఆలోచనతో గౌరవ ఎమ్మెల్యే గారి ప్రత్యేక చొరవతో గ్రామంలో కొత్త తాగునీటి బోరును వేయించారు.ఈ కార్యక్రమంలో ఐరన్ బండ బాషా పార్టీ నాయకులు పాల్గొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి, నీటి ఎద్దడి రాకుండా ముందుగానే స్పందించి బోర్ల ఏర్పాటుకు ఆదేశాలిచ్చిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి గారికి స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి గౌరవ ఎమ్మెల్యే గారు ఎల్లప్పుడూ అండగా ఉంటారని వారు కొనియాడారు.

## ఎమ్మిగనూరులో ప్రజా సమస్యల పరిష్కారానికి గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనగేశ్వర రెడ్డి గారు తక్షణ చర్యలు




**ఎమ్మిగనూరు జూలై 13,ప్రభ మనం:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన గమనించిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయనగేశ్వర రెడ్డి , ఎమ్మిగనూరు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న కీలకమైన పౌర సమస్యలను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులను నిర్దేశించారు. గ్రామీణ ప్రాంతాలలో అకాలంగా మరియు తరచుగా పగలు, రాత్రి సమయాల్లో సంభవిస్తున్న విద్యుత్ కోతలపై గౌరవ ఎమ్మెల్యే గారు డాక్టర్ బి.వి. జయనగేశ్వర రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.షెడ్యూల్ లేని విద్యుత్ అంతరాయాలను నివారించాలని, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులను నిర్దేశించారు. అదేవిధంగా, ఎమ్మిగనూరు మండలంలో భూగర్భ మురుగునీటి పారుదల (ఖ+ఐ) ప్రాజెక్టు కోసం రోడ్డును తవ్వేసి ప్రమాదకరంగా వదిలేసిన ఉదంతంపై స్పందిస్తూ, ప్రజలకు ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు తక్షణమే రోడ్డు పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని మునిసిపల్ అధికారులను నిర్దేశించారు. కోటేకల్ వద్ద కొత్తగా ప్రారంభించిన నగర వనంలో కనీస సదుపాయాలు కరువవ్వడంపై కూడా గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనగేశ్వర రెడ్డి స్పందించారు. అటవీ శాఖఅధికారులతో మాట్లాడుతూ, అక్కడ ప్రవేశ రుసుము వసూలు చేస్తున్నప్పటికీ కనీస వసతులు లేకపోవడంపై తక్షణమే స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాలు, పనిచేసే మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, అలాగే దెబ్బతిన్న ఆట వస్తువులను పునరుద్ధరించాలని నిర్దేశించారు. ప్రజల సంక్షేమమే అత్యంత ప్రధానమైనదని ఆయన, నిర్దేశించిన అన్ని పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను కోరారు.

## రూపాయి రక్షణే లక్ష్యం..
## కేంద్రం అలర్ట్ దిగుమతులపై కఠిన ఆంక్షలు..!




అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ క్రమంగా పడిపోవడం కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో కనిష్టానికి పడిపోవడంతో, ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రభుత్వం ఇప్పుడు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. దేశం భారీ దిగుమతుల బిల్లును తక్షణమే నియంత్రించడానికి, భారతదేశానికి ప్రత్యేకంగా అవసరం లేని లేదా దేశీయంగా సులభంగా ఉత్పత్తి చేయగల విదేశీ వస్తువుల దిగుమతులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ క్రమంగా పడిపోవడం కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో కనిష్టానికి పడిపోవడంతో, ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రభుత్వం ఇప్పుడు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగింది. దేశం భారీ దిగుమతుల బిల్లును తక్షణమే నియంత్రించడానికి, భారతదేశానికి ప్రత్యేకంగా అవసరం లేని లేదా దేశీయంగా సులభంగా ఉత్పత్తి చేయగల విదేశీ వస్తువుల దిగుమతులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది. ఈ వ్యూహాత్మక చర్య రూపాయి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, దేశంలోని తయారీ రంగానికి (మేక్ ఇన్ ఇండియా) ఒక పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. రూపాయి విలువ నిరంతరం పడిపోవడం ప్రభుత్వ గుండెచప్పుడును పెంచింది. ఇటీవలే మంగళవారం (మే 19) నాడు, భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే రూ. 96.5 వద్ద కొత్త రికార్డు కనిష్ట స్థాయికి పడిపోయింది. అంతకుముందు సోమవారం నాటి ముగింపు రూ. 96.34 తో పోలిస్తే ఇది మరింత దిగజారింది. రూపాయి బలహీనపడటం దేశ వాణిజ్య లోటుపై స్పష్టంగా కనిపిస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారం, భారతదేశ వాణిజ్య లోటు మార్చిలో 20.7వి బిలియన్ డాలర్ల నుండి ఏప్రిల్ నాటికి ఏకంగా 28.4 బిలియన్ డాలర్లకు పెరిగింది. విదేశీ పెట్టుబడులు మందగించిన నేపథ్యంలో, నిధుల తరలింపు మరియు చెల్లింపుల బ్యాలెన్స్ పై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మనం ఇదే రీతిన పెద్ద మొత్తంలో డబ్బును విదేశీ వస్తువుల కోసం విదేశాలకు పంపడం కొనసాగిస్తే, అది దేశ మొత్తం ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్షంగా, ప్రతికూలంగా ప్రభావం చూపుతుంది. దీని పర్యవసానాలను చివరకు ద్రవ్యోల్బణం, పెరిగే ధరల రూపంలో సామాన్యుడే భరించాల్సి వస్తుంది.ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఈ ఒత్తిడిని తగ్గించేందుకు, వచ్చే వారం ఒక ఉన్నత స్థాయి అంతర్-మంత్రిత్వ శాఖల అత్యవసర సమావేశం జరగనుంది. ఈ కీలక సమావేశానికి ఆర్థిక, వాణిజ్య శాఖలతో సహా పలు కీలక మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత భౌగోళిక-రాజకీయ సంక్షోభం నేపథ్యంలో, దిగుమతుల భారాన్ని తగ్గించి, దేశీయ ఆదాయాన్ని పెంచేందుకు గల తక్షణ మార్గాలను ఈ సమావేశంలో తీవ్రంగా పరిశీలించనున్నారు.భారతదేశంలోనే తగినంత పరిమాణంలో ఉత్పత్తి అయ్యే అనేక ఉత్పత్తులు ఇంకా విదేశాల నుండి దేశంలోకి దిగుమతి అవుతున్నాయని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. ఈ అనవసర దిగుమతులు రూపాయిపై అదనపు భారాన్ని మోపుతున్నాయి. పరిస్థితి తీవ్రతను బట్టి, ప్రభుత్వం అటువంటి వస్తువులపై కస్టమ్స్ సుంకాలను భారీగా పెంచవచ్చు లేదా వాటి దిగుమతులపై నేరుగా కఠినమైన ఆంక్షలు, కోటాలను విధించవచ్చు.ప్రభుత్వ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది: దేశీయంగా తయారు చేయగలిగిన వస్తువులను విదేశాల నుండి భారీగా డబ్బు చెల్లించి ఎందుకు దిగుమతి చేసుకోవాలి? ఇటీవల, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, దేశీయంగా కొనుగోలు చేయగల ఉత్పత్తులను విదేశాల నుండి దిగుమతి చేసుకోవద్దని దిగుమతిదారులకు, వ్యాపారవేత్తలకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. విదేశాలపై ఆధారపడటం తగ్గించి, భారతదేశంలోనే తయారీ అవకాశాలను అన్వేషించాలని ఆయన వారికి సూచించారు.ప్రభుత్వం ఇప్పుడు చౌకైన, నాణ్యత లేని విదేశీ వస్తువుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించే పనిలో పడింది. ఈ దిశగా, తక్షణమే నిషేధించగల లేదా ఆంక్షలు విధించగల ఉత్పత్తుల జాబితాను సిద్ధం చేయమని అన్ని మంత్రిత్వ శాఖలను కోరడం జరిగింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే, దేశంలో పెరుగుతున్న బంగారం దిగుమతి బిల్లును అరికట్టడానికి గత వారమే ప్రభుత్వం పసిడిపై కస్టమ్స్ సుంకాలను గణనీయంగా పెంచింది. విదేశీ వస్తువులపై సుంకాల పెంపు, నియంత్రణలు దేశీయ పరిశ్రమలకు రక్షణ కవచంగా మారనున్నాయి.అయితే, ఈ మొత్తం ప్రక్రియను ప్రభుత్వం తొందరపాటుతో కాకుండా, చాలా వ్యూహాత్మకంగా చేపట్టనుంది. ఏవైనా కొత్త ఆంక్షలను చాలా జాగ్రత్తగా, నిర్దిష్ట కాలపరిమితిలోగా అమలు చేస్తామని ఒక సీనియర్ అధికారి స్పష్టం చేశారు. నిత్యావసర వస్తువుల కీలక సరఫరా గొలుసుపై గానీ, ముడిసరుకుపై ఆధారపడే దేశీయ తయారీ రంగంపై గానీ ఇవి ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.మొత్తంమీద, విలాసవంతమైన, అత్యవసరం కాని దిగుమతులను పరిమితం చేయడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువకు మద్దతు ఇవ్వడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యం. దీనివల్ల భారతదేశంలో స్వదేశీ ఉత్పత్తి పెరిగి, సరికొత్త ఉపాధి అవకాశాలు ఏర్పడటమే కాకుండా, దేశీయ పరిశ్రమలకు ఎంతో అవసరమైన ఊతం లభిస్తుంది.

## పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బిగ్ న్యూస్..
## ఈ వివరాలు చెక్ చేస్కోండి తప్పులుంటే సమస్యలే..



ఈపీఎఫ్ఓలో ఖాతాదారులుగా ఉన్నారా.. అయితే మీకో అలర్ట్. కేవైసీ వివరాలు అనేది ఎప్పుడూ కరెక్ట్‌గా ఉండేలా చూసుకోవాలి. లేకపోతే పీఎఫ్ సేవలు పొందటంలో మీకు ఇబ్బందులు ఎదురుకావొచ్చు. యూఏఎన్ పోర్టల్‌లోకి వెళ్లి మీరు సులువుగా కేవైసీ వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు. అదెలా అంటే..ఈపీఎఫ్ఓ ఖాతాదారులు తమ పీఎఫ్ అకౌంట్లో ఎప్పుడూ వివరాలు సరి చూసుకుంటూ ఉండాలి. కేవైసీ వివరాలు కరెక్ట్‌గా ఉన్నాయా..? లేదా? అనేది చెక్ చేసుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ వివరాల్లో తప్పులు లేకుండా చేసుకోవాలి. ఒకవేళ తప్పుడు వివరాలు ఉంటే ఈపీఎఫ్ఓ క్లెయిమ్స్, బదిలీలు, కేవైసీ వెరిఫికేషన్ ప్రక్రియ వంటి సేవల్లో అంతరాయం కలగొచ్చు. ఈపీఎఫ్ఓ సేవలు సజావుగా పొందేందుకు యూఏఎన్ పోర్టల్‌లో కేవైసీ వివరాలు అప్డేట్‌గా ఉంచుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలను లింక్ చేసుకోవాలి. దీంతో పీఎఫ్ విత్ డ్రా, అకౌంట్ ట్రాన్స్‌ఫర్, పెన్షన్ వంటి సేవలు ఆన్‌లైన్‌లో సులువుగా పొందవచ్చు. యూఏఎన్ పోర్టల్‌లోకి వెళ్లి మీరు సులువుగా కేవైసీ వివరాలు అప్డేట్ చేసుకోవచ్చు.

**కేవైసీ వివరాలు చూసుకోండి..**

ఉద్యోగాలు మారాలనుకునేవారు, పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేయాలనుకునేవారు ఖచ్చితంగా కేవైసీ రికార్డులు సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు వంటి వివరాలను ఈపీఎఫ్‌వో పోర్టల్‌లో అనుసంధానించాలి. ఆన్‌లైన్‌లో ఈపీఎఫ్ఓ సేవలు పొందాలంటే వీటిని లింక్ చేసుకోవడం అనేది తప్పనిసరి. లేకపోతే మీరు ఎలాంటి సర్వీసులు పొందలేరు. ఆన్‌లైన్‌లో పీఎఫ్ విత్ డ్రా, కంపెనీ మారినప్పుడు పీఎఫ్ అకౌంట్ బదిలీ, పెన్షన్ క్లెయిమ్ ప్రాసెసింగ్, ప్రొఫైల్ వెరిఫికేషన్, వేగవంతమైన క్లెయిమ్ పరిష్కారం వంటి పనులకు కేవైసీ వివరాలు అవసరం. తప్పుడు లేదా అసంపూర్తిగా సమాచారం ఉండటం వల్ల ఆన్ లైన్ సేవలు పొందే సమయంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు.

కేవైసీ వివరాలు అప్డేట్ చేయాలంటే..?

ఆన్‌లైన్‌లో కేవైసీ వివరాలు అప్డేట్ చేయాలంటే.. ముందుగా కొన్ని పరిశీలించుకోవాలి. యూఏఎన్ నెంబర్ యాక్టివ్‌గా ఉంచుకోవాలి. యూఏఎన్ పోర్టల్ పాస్ వర్డ్, ఆధార్‌తో మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండటం, పాన్ కార్డు వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు అన్నీ ముందుగా సిద్ధం చేసుకుని ఉండాలి. ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నెంబర్ యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాలి.

ఆన్లైన్‌లో ఎలా చేసుకోవాలి..?

ఈపీఎఫ్ఓ పోర్టల్‌లోకి వెళ్లండి

మేనేజ్ అనే ట్యాబ్‌పై క్లిక్ చేయండి

కేవైసీ అనే ఆప్షన్ ఎంచుకోండి

ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్‌లలో ఏది అప్డేట్ చేయాలనుకుంటున్నారనేది ఎంచుకోండి

వివరాలను నమోదు చేయండి

డిక్లరేషన్ బాక్స్‌పై టిక్ చేయండి

## గ్రామస్తులతో సరదాగా
# గడిపిన జిల్లా ఎస్పీ







**ఉయ్యాలవాడ, జూలై 13,ప్రభ మనం:** మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ గ్రామస్తులతో సరదాగా గడిపారు. సోమవారం ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించారు. స్థానిక సంత మార్కెట్ సమీపంలో గ్రామస్తులు కాలక్షేపానికి ఆడుతున్న పులిగీతం ఆటను పరిశీలించి ఆట తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ప్రజల జీవన విధానాలపై చర్చించారు. మండలంలో ఎటువంటి పరిశ్రమలు లేవని, ప్రతి ఒక్కరు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తారని గ్రామస్తులు ఎస్పీకి తెలిపారు. అనంతరం కలియుగ దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డికి విక్టోరియా మహారాణి బహుకరించిన బంగారు పథకాన్ని ఆయన వంశీయులు బుడ్డా విశ్వనాథరెడ్డి గృహంలో పరిశీలించారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి విక్టోరియా మహారాణి బంగారు పథకాన్ని అందజేయడానికి గల కారణాలను తెలియజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి శ్రీనివాసులు, కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ ఎస్సైలు మల్లికార్జున్ రెడ్డి, రామిరెడ్డి, ఏఎస్ఐ ప్రతాప్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలపై బిగ్ రిలీఫ్..
## పెరుగుదలకు బ్రేక్ లేటెస్ట్ ధరలు ఇలా..




పెట్రోల్, డీజిల్ ధరలపై వాహనదారులకు బిగ్ రిలీఫ్ లభించింది. బుధవారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. వారం రోజుల్లో ఇంధన ధరలు రెండుసార్లు పెరిగాయి. మంగళవారం కూడా పెరగ్గా.. బుధవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో ధరల పెంపు నుంచి కాస్త ఊరట లభించిందని చెప్పవచ్చు. వారం రోజుల్లో రెండుసార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాహనదారులతో పాటు సామాన్యులపై ప్రభావితం చూపిస్తున్నాయి. దీంతో ఇంధన ధరలు మరింత పెరగుతాయనే వార్తల క్రమంలో బుధవారం కాస్త ఉపశమనం లభించింది. ఇవాళ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం లీటర్ పెట్రోల్‌పై 86 పైసలు, డీజిల్‌పై 83 పైసలు పెరగ్గా.. బుధవారం కాస్త శాంతించాయి. దేశవ్యాప్తంగా కొత్త ధరలను చమురు కంపెనీలు ప్రకటించాయి. ఉదయం 6 గంటలకు కంపెనీలు తాజా ధరలను విడుదల చేస్తూ ఉంటాయి. లేటెస్ట్ ధరల్లో ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదు. దీంతో ధరలు స్థిరంగా ఉన్నాయని చెప్పవచ్చు.

**వివిధ నగరాల్లో ధరలు ఇలా..**

ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.98.64 వద్ద కొనసాగుతోండగా.. డీజిల్ రేటు రూ.91.58 వద్ద ఉంది.

ఇక హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.111.88 వద్ద ఉండగా.. డీజిల్ రూ.99.95 పలుకుతోంది.

ఇక చెన్నైలో లీటర్ పెట్రోల్ రూ.104.46, డీజిల్ రూ.96.11 వద్ద ఉంది.

బెంగళూరులో లీటర్ పెట్రోల్ రూ.107.12 వద్ద ఉండగా.. డీజిల్ రూ.95.04 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో పెట్రోల్ రూ.107.59, డీజిల్ రూ.94.08గా ఉంది.

కోల్ కత్తాలో లీటర్ పెట్రోల్ ధర రూ.109.70 వద్ద ఉండగా.. డీజిల్ రూ.96.07 వద్ద కొనసాగుతోంది.

గురుగ్రామ్‌లో లీటర్ పెట్రోల్ రూ.99.29 వద్ద కొనసాగుతోండగా.. డీజిల్ రూ.91.80 వద్ద ఉంది.

నోయిడాలో లీటర్ పెట్రోల్ ధర రూ.98.91 వద్ద ఉండగా.. డీజిల్ రూ.92.91గా కొనసాగుతోంది

**వారం రోజుల్లో రెండుసార్లు..**

వారం రోజుల్లో ఏకంగా రెండుసార్లు ధరలు పెరగడంతో సామాన్యుల జేబుపై భారం పడుతోంది. నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయి. అలాగే వాహనదారులు ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అయితే మీరు కూడా పెట్రోల్, డీజిల్ ధరలను సులువుగా ప్రతీ రోజు చెక్ చేసుకోవచ్చు. ఇండియన్ ఆయిల్ కస్టమర్లు ఆర్ఎస్‌పీ సిటీ కోడ్ టైప్ చేసి 9224992249 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపాలి. ఇక బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కస్టమర్లు ఆర్ఎస్‌పీ అని టైప్ చేసి 9223112222 నెంబర్‌కు ఎస్ఎంఎస్ పంపాలి. కాగా వారం రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్‌పై రూ.4 మేర పెరిగాయి. ఈ నెల 15వ తేదీన లీటర్‌పై రూ.3 మేర పెంచగా.. మే 19వ తేదీన 90 పైసలు పెంచాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగుతుండగా.. కొంతకాలంగా చమురు కంపెనీలు ధరలను స్థిరంగా ఉంచాయి. దీని వల్ల కంపెనీలకు నష్టం వాటిల్లుతోంది. దీంతో నష్టాల నుంచి తప్పించుకునేందుకు వారంలో రెండుసార్లు ధరలను పెంచాయి. ఈ పెంపు వల్ల నష్టాలు తగ్గినప్పనటికీ.. ఇంకా ఒత్తిడి కొనసాగుతూనే ఉంది. దీంతో ధరలు మరింత పెరగవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## బిజీ మార్కెట్లలో 'క్యారీమెన్' కల్చర్ సామాగ్రి మోయడానికి అసిస్టెంట్ దొరికేసాడు!



మీరు ఎప్పుడైనా ఢిల్లీ మార్కెట్లలో షాపింగ్ చేసి ఉంటే, అక్కడ జరిగే తతంగమంతా మీకు ఇప్పటికే తెలిసి ఉంటుంది. ఒక చేత్తో మూడు షాపింగ్ బ్యాగులు, మరో చేత్తో ఆహార ప్యాకెట్లను బ్యాలెన్స్ చేయడం, జేబులోంచి ఫోన్ జారిపోవడం, విపరీతమైన చెమట, రద్దీ. ప్రతి రెండు సెకన్లకు ఎవరో ఒకరు, "భయ్యా సైడ్!" అని అరవడం కామన్. మీరు ఎప్పుడైనా ఢిల్లీ మార్కెట్లలో షాపింగ్ చేసి ఉంటే, అక్కడ జరిగే తతంగమంతా మీకు ఇప్పటికే తెలిసి ఉంటుంది. ఒక చేత్తో మూడు షాపింగ్ బ్యాగులు, మరో చేత్తో ఆహార ప్యాకెట్లను బ్యాలెన్స్ చేయడం, జేబులోంచి ఫోన్ జారిపోవడం, విపరీతమైన చెమట, రద్దీ. ప్రతి రెండు సెకన్లకు ఎవరో ఒకరు, "భయ్యా సైడ్!" అని అరవడం కామన్. మరి ఈ గందరగోళం మధ్యలో ఎక్కడో మీ ఆత్మీయులు ఇంకా, "జస్ట్ ఇంకొక్క చివరి షాపు" అని చెబుతూనే ఉంటుంది.లజపత్ నగర్, సరోజినీ నగర్, లేదా చాందినీ చౌక్ అయినా సరే, ఈ ప్రసిద్ధ మార్కెట్లలో షాపింగ్ చేయడం ఎప్పుడూ ఒకే సమయంలో ఉత్సాహంగానూ, శారీరకంగా అలసటగానూ ఉండేది. కానీ ఇప్పుడు, ఢిల్లీకి చెందిన ఒక సరికొత్త స్టార్టప్ ఆ కష్టాలను మార్చడానికి ప్రయత్నిస్తోంది. ఇది వేలాది మంది అలసిపోయిన భర్తలను, చిరాకుపడిన ప్రియులను, సతమతమవుతున్న తల్లులను, నిస్సత్తువగా ఉన్న కొనుగోలుదారులను కాపాడే సంజీవనిలా మారింది.

మేము 'క్యారీమెన్' గురించి మాట్లాడుతున్నాము. ఇది ఒక సరికొత్త షాపింగ్ సహాయక సేవ దీని ప్రాథమిక సూత్రం ఒక్కటే."మీరు షాపింగ్ చేయండి. మీ సామాగ్రిని మేము మోస్తాము."

ఆలోచన ఎక్కడ పుట్టింది?

ఈ వినూత్న ఆలోచన చాలా మందికి ఎదురయ్యే ఒక నిత్య అసంతృప్తి నుండి పుట్టింది. దీని వ్యవస్థాపకులు ఇద్దరూ ఢిల్లీ స్థానికులే. వారు తమ కుటుంబాలతో కలిసి రద్దీగా ఉండే మార్కెట్లకు వెళ్తూ పెరిగారు. అంతులేని సంచుల బరువు, సుదీర్ఘ నడకలు, ఆహారం కోసం క్యూలు, శారీరక అలసట కారణంగా షాపింగ్‌లోని అసలు ఆనందం తరచుగా మాయమైపోతుందని వారు గ్రహించారు. "ప్రజలు షాపింగ్ చేయడాన్ని ఇష్టపడతారు, కానీ దానితో వచ్చే శారీరక శ్రమను ద్వేషిస్తారు," అని ఆ స్టార్టప్ ప్రతినిధి అన్నారు.

కేవలం రూ. 149 లకే పర్సనల్ అసిస్టెంట్!

గంటకు కేవలం రూ. 149 చెల్లిస్తే మూడు నాలుగు గంటల ప్యాకేజీల ఎంపికలతో కొనుగోలుదారులకు మార్కెట్ అంతటా వారితో పాటు ఉండే ఒక శిక్షణ పొందిన సహాయకుడు లభిస్తారు. ఆ సహాయకుడు చేసే పనులు ఏంటంటే..? షాపింగ్ బ్యాగులు మోయడం (గరిష్టంగా 12 కేజీల బరువు పరిమితి), దుకాణాలలో సరైన దారి చూపడం, ఫుడ్ కౌంటర్ల వద్ద లాంగ్ క్యూలలో వేచి ఉండటం, పార్కింగ్ ప్రదేశాలు లేదా మెట్రో గేట్ల వరకు సామాగ్రిని చేర్చడం.. ఒక్క మాటలో చెప్పాలంటే, కొనుగోలుదారులు చివరకు తమ చేతులను ఖాళీగా ఉంచుకుని, చాలా తక్కువ ఒత్తిడితో మార్కెట్‌ను ఆస్వాదించగలుగుతారు.

గర్భిణీలు, వృద్ధులతోపాటు పసిపిల్లల తల్లులకు వరం..!

ఈ సేవ నిజంగా సహాయం అవసరమైన వారికి మరింత ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు.. రద్దీగా ఉండే మార్కెట్లలో సంచులు పట్టుకుని నడవడం శారీరకంగా చాలా కష్టం. ఒక కస్టమర్ నిత్యావసరాలు కొనుగోలు చేసేటప్పుడు మార్కెట్‌లో సౌకర్యవంతంగా కదలడానికి ప్రత్యేకంగా ఈ సేవను బుక్ చేసుకుంటున్నారు. అలాగే, పసిపిల్లలున్న తల్లిదండ్రులు ఒక చేత్తో స్ట్రోలర్‌ను, మరో చేత్తో సంచులను పట్టుకోవడం మానవాళికి తెలిసిన అత్యంత కష్టమైన టాస్క్. ఈ స్టార్టప్ అదనపు రుసుముతో సహాయకుడితో పాటు స్ట్రోలర్ అద్దెలను కూడా అందిస్తుంది. ఇక, బట్టలు, బెడ్‌షీట్లు కొనుగోలు చేసే వృద్ధులకు కేవలం కూర్చుని విశ్రాంతి తీసుకోవడానికి ఒక చోటు, ఆహారం ఆర్డర్ చేయడంలో సహాయం లేదా క్యాబ్ కోసం వేచి ఉన్నప్పుడు సపోర్ట్ అవసరమవుతాయి.ఈ అనుభవాన్ని మరింత సౌకర్యవంతంగా చేయడానికి, ఈ బృందం పోర్టబుల్ క్యాంపింగ్ కుర్చీలను కూడా ప్రవేశపెట్టింది. వినియోగదారుడు అలసిపోతే, సహాయకుడు మార్కెట్ మధ్యలోనే ఒక మడత కుర్చీని ఏర్పాటు చేస్తారు. ఎండ, వానల నుండి రక్షణ కోసం గొడుగులు, మొబైల్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు, తాగునీరు కూడా ఈ సేవలో భాగమే.

**ప్రచారంతో దూసుకుపోతున్న స్టార్టప్**

ఈ స్టార్టప్ ప్రారంభమైన మొదటి నెలలోనే 50కి పైగా బుకింగ్‌లను పూర్తి చేసింది. ఖరీదైన ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రచారాల కంటే ఎక్కువగా మౌఖిక ప్రచారం, సహజసిద్ధమైన సోషల్ మీడియా సందడి ద్వారానే ఈ కాన్సెప్ట్ వ్యాపించింది. ప్రస్తుతానికి ఈ సేవ లజపత్ నగర్‌లో నడుస్తోంది, కానీ త్వరలోనే చాందినీ చౌక్‌లో కూడా విస్తరించనున్నారు.ఇలాంటి స్టార్టప్‌లు షాపింగ్ చేసేటప్పుడు ఉండే శారీరక ఒత్తిడిని తగ్గించడంలో ఖచ్చితంగా సహాయపడవచ్చు. కానీ, మన అత్యంత మధురమైన షాపింగ్ జ్ఞాపకాలలో కొన్ని మనతో పాటు వచ్చే వ్యక్తులతోనే ముడిపడి ఉంటాయి. కేవలం తన కుటుంబంతో సమయం గడపాలనే ఉద్దేశంతో నిశ్శబ్దంగా సంచులు మోసే తండ్రి, ఇష్టం లేకపోయినా నియమించబడిన కూలీగా వెంట వచ్చే సోదరుడు, లేదా ట్రయల్ రూమ్‌ల బయట గంటసేపు ఓపికగా వేచి ఉండే భర్త ఇచ్చే ప్రేమ విలక్షణమైనది. క్యారీమెన్ మీ చేతిలోని బరువును తగ్గించగలదు కానీ, మీ ప్రియమైనవారు మీ పక్కన ఉండటం వల్ల కలిగే భావోద్వేగపరమైన ఆనందాన్ని ఏ సేవ కూడా భర్తీ చేయలేదు!

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com